# అబద్ధం రక్తికట్టింది

వేమూరి వి. విమల

అబ్బ! వండర్‌ఫుల్ పిక్చర్. హిచ్ కాక్ పిక్చర్స్ అంటే పడిచస్తాను. అలాంటి పిక్చరు మా వూరు వచ్చింది జన్మానికి శివరాత్రి. మా వూరు మంచి ఇంగ్లీషు పిక్చర్స్ రానే రావు. వస్తేమటుకు తప్పకుండా చూస్తాను ఆఫీసునుండి వస్తూ వాల్ పోస్టరు చూశాను. రాక్సీలో "రియర్ విండో" వస్తూ వస్తూ మూర్తితోగూడా చెప్పాను. నేను వచ్చేటప్పటికి రెడీగా ఉండమని, తొందరగా వెడితేగాని టికెట్లు దొరకవనీ చెప్పాను. ఇంటికివచ్చి డ్రెస్సు మార్చుకుని టిఫిను తీసుకుని కారు తిన్నగా మూర్తి ఇంటికి పోనిచ్చాను. కారులో కూర్చొని హారన్ వేశాను మూర్తి నాకోసం ఎదురుచూస్తూ కూచుంటాడనుకున్నాను పోనీ నా హారన్ విని ముందుకు వచ్చిగూడా చూడలేదు అలాంటి లక్షణాలు ఏవీ కనపడలేదు. ఇంట్లోకి వెళ్లి చూశాను. ఈజీచైర్‌లో కూర్చుని సిగరెట్టు పొగ వదులుతూ ఊహాతరంగాలలో తేలిపోతున్నాడు. చెప్పద్దూ నాకు చెడ్డ ఒళ్ళు మండింది. నేను చెప్పినది ఏమిటి? వీడు చేసినది ఏమిటి?

మూర్తీ! అలావున్నావేరా! ఆఫీసులో బాగానే వున్నావుగా ఇంతలోకి ఏమి ముంచుకు వచ్చిందిరా" అన్నాను.

కొద్దిగా తలనెప్పి వచ్చిందిరా. అదీ కాకుండా ఇవాళ మా నాన్న వస్తున్నాడురా. సారీ ఏమీ అనుకోకురా నువ్వు వెళ్లు" అన్నాడు.

"అదేమిటిరా! వస్తానన్నావుగా కాస్తేగదురా తలనొప్పి. ఇదుగో ఈమాత్ర వేసుకోరా. ఊ జల్దీ మంచి పిక్చర్‌రా. లేవరా మీ నాన్న వచ్చేటప్పటికి నువ్వు పిక్చర్ నుండి వచ్చేస్తావులేరా" అన్నాను.

"సారీ గోపాల్, ఏమీ అనుకోకు. నువ్వైనా తొందరగా వెళ్ళు. లేకపోతే టిక్కెట్లు దొరకవు" అన్నాడు.

"ఇవాళ రాకపోతే పోనీ రేపు వస్తావా? నేను ఇవాళ చూసేస్తాను. భలే డిటెక్టివ్ కథరా, రేపు వస్తావా?" అన్నాడు.

"ఒరేయి, నువ్వు వెళ్దామనుకున్నావు నువ్వు వెళ్ళు. డిటెక్టివ్ కథ అంటున్నావు. నాకసలే తలనొప్పి. వెధవ కథలు వాళ్లూను. రేపుగూడా నేను రానురా, అనుకున్నదేదో అనుకున్నాను. నువ్వు వెళ్లిరా" అన్నాడు.

ఆవేళ నేను వెళ్లటమే మంచిదయింది. నేను వెళ్ళకపోతే నా జీవితపథం ఇంకోలా వుండేది. ఒక్కొక్కరి జీవితపథం కేవలం ఒక్క సంఘటనతో పూర్తిగా మారిపోవడము చాలాచోట్ల సంభవిస్తుంది ఆ సంఘటన అట్లా జరగకపోయినా యిదే ఫలితం వేరే విధంగా పొందడానికి అవకాశాలున్నాయనటం వాదంకోసమే అవుతుంది. ఏమయితేనేమి ఆవేళ పిక్చర్‌కి వెళ్లాను.

ఒక్కణ్ణే బయలుదేరానన్న అసంతృప్తి తప్పించి అంతా బాగానేవుంది రాక్సీ థియేటర్ ఇంచుమించుగా నాలుగుమైళ్లుంది మా ఇంటిదగ్గరనుండి టికెట్లు దొరకవేమోనని కారు స్పీడుగా పోనిచ్చి 6-15 కల్లా హాలు దగ్గర చేరుకున్నాను. కారు లాక్ చేసి బుకింగ్ దగ్గరకి వెళ్లాను. "హౌస్‌ఫుల్" అని బోర్డు కనపడింది మూర్తిమీద విసుక్కున్నాను వాడి మూలానే నాకీ ఆలస్యమయింది. ఇప్పుడేమి చెయ్యను? ఎంతో ఆశ కొద్ది వచ్చాను, పిక్చర్ చూద్దామని ఏమి చెయ్యటానికీ తోచలేదు సరిగ్గా బుకింగ్ ఆఫీసుకి ఓ మూడుగజాల దూరంలో ఒక సుందరాంగి నిలబడి వుంది. ఆమె ఎవరికోసమో చూస్తోంది మొట్టమొదటిసారిగా ఆమెనివీక్షించాను. సన్నగా పొడుగ్గావుంది. కాంతివంతమైన ముఖం. బంగారుఛాయగల శరీరం. అద్దాలవంటి చెక్కిళ్ళు, సౌందర్యం, సౌకుమార్యం ఆమె సొత్తు. ఆమె కన్నుల్లోనించి ఆమె మనస్థయిర్యం తొంగి చూస్తున్నది కవి మనోభావంలోని సుందరాంగిలా వుంది చాలా లావుపాటి జడలు రెండు వేసుకుంది. తెల్లటి సిల్కు చోళి వేసుకుంది. తెల్లటి సిల్కుచీర ధరించింది. చోళికి, చీరకి, సరిపడ్డట్టుగా రెండు అంగుళాలున్న హైహీల్డు శాండల్స్ వేసింది. నయాపైసాకన్న ఓచుట్టు చిన్నదైన పెద్ద లోపుకుంకుమబొట్టు పెట్టుకుంది. ఆమె నిజంగా అందంగా వుంది ఒక చేతికి వాచ్ వుంది. మాటిమాటికి టైము చూసుకుంటోంది. నిజంగా చెప్పాలంటే ఇరవైయోశతాబ్దపు నవనాగరిక లక్షణాలు ఆమెలో పూర్తిగా మూర్తిభవించి వున్నాయి. ఇంతసేపు నన్ను చూడలేదు. ఒక్కసారిగా చూచింది. నఖశిఖ పర్యంతం పరీక్షగా చూడటంవల్ల ఆమెకి కోపం వచ్చింది. నావైపు నుంచి ముఖం తిప్పేసుకుంది అదేగాని మహాపతివ్రతలకాలమే అయినట్లయితే ఆమె తీక్షణ దృక్కులకు మాడి భస్మమయిపోయేవాడిని. ఇంక పిక్చర్ ఒక పదినిమిషాలలో ప్రారంభం చేస్తారు. ఆ సుందరాంగికి ఏమి చెయ్యాలో తోచటంలేదు. ఏముంది ఎవరో స్నేహితురాలు వస్తానని మోసంచేసి వుంటుంది. నాకయినట్టుగానే ఇంక గత్యంతరం లేక తిరిగి వెళ్లిపోదామనుకున్నాను అలా, అనుకుని రెండడుగులు ముందుకు వేసాను. ఇంతలోకి "మిస్టర్" అన్న ఒక కోమల కంఠధ్వని వినపడింది. వెనక్కి తిరిగిచూశాను. ఆ సుందరాంగే అక్కడే నిలబడివుంది సుందరి నాకు భయంవేసింది అలా చూసినందుకు నన్ను నాలుగుచివాట్లు పెడుతుందేమోనని అనుకున్నాను. కాని దేవుని దయవలన అలాంటిదేమీ జరగలేదు. ఆమెదగ్గరికి వెళ్లాను "మీరు మరోలా అనుకోకపోయినట్లయితే నా దగ్గర ఒక టికెట్ వుంది. నా స్నేహితురాలు థియేటర్ దగ్గర కలుసుకుంటానని దగాచేసింది. మీకేమి అభ్యంతరం లేకపోతే ఈ టికెట్ తీసుకోవచ్చు. అనవసరంగా వృధా అవటం ఇష్టంలేదు. మేము ముందరే బుక్ చేయించుకున్నాము," అంది. నాకు నిజంగా ఏమి అనాలో తెలియలేదు. ఆ సుందరాంగిని మనసులో అభినందించుకున్నాను. మిస్ మీరు


"సారీ! మిసెస్ గిరాశేఖర్" అని వస్తూ వున్న నవ్వును బలవంతంగా ఆపుకుంది ఎందుకో నా నోటిలోమాట నోటిలోనే ఆగిపోయింది ఆమెకి థాంక్స్ చెప్పాను. ఎందుచేతోగాని ఆమె "మిసెస్" అనగానే నాకు పిక్చర్ మీద ఆసక్తిపోయింది. టికెట్టు లేకపోతే తిరిగి వెళ్ళిపోయేవాడిని. కాని అప్రయత్నంగా టికెట్టు వచ్చింది. నాలో మార్పుచూస్తే నాకే నవ్వు వచ్చింది ఆమెకి కనపడకుండా, ముఖంమీద ఏర్పడిన చెమటబిందువులను తుడుచుకున్నాను. టికెట్టు వచ్చిందన్న

# ★ అబద్ధం రక్తికట్టింది ★

ఆనందం అంతరించిపోయింది. ఏమిటో ఆమె 'మిస్' అయితే నాకు వచ్చే లాభమేమిటి? 'మిసెస్' అయితే వచ్చిన నష్టమేమిటి? నాలో నేను నవ్వుకున్నాను ఇదంతా రాయటానికి ఇంతసేపు పట్టింది గాని ఒక్క క్షణంలో జరిగిపోయింది. నా భావాల్ని కొన్ని పసికట్టి ఆమె చిరునవ్వు నవ్వుకుంది. నా ఆలోచనలకి అంతరాయం కలిగించింది. "ఏదో చెప్పబోయారు. ఇంతలో నేనే అడ్డు వచ్చాను" అంది. "గీతా, మీరు నాకు టికెట్టు ఇచ్చినందుకు మిమ్మల్ని ఎలా అభినందించాలో తెలియటంలేదు" అన్నాను ఇంతలో ఫస్ట్ బెల్ వినపడింది. ఆమె అంది "దండి Mr . "

"ఆ, నాపేరు చంద్రశేఖర్" అన్నాను. ఇలా అనగానే ఆమె ముఖకవళికలు మారిపోయాయి. ఇందాక నేను అనుభవించిన బాధ అనుభవించింది. నాపేరు వినగానే ఆమె సిగ్గుతో తల వాల్చేసింది. ఎందుకో నాకు తెలియలేదు థియేటర్‌లోకి వెళ్ళాము. లైట్లు ఆఫ్‌చేశారు ఇద్దరిసీట్లు పక్కపక్కనే వున్నాయి. "మీరు వెళ్ళండి" అన్నాను కాని సరిగ్గ ఆమె కూర్చుండే సీటు పక్కనే ఒక యువకుడు కూర్చున్నాడు అందుచేత "మీరు రెళ్ళండి" అంది. సరేనని నేనేవెళ్ళి కూర్చున్నాను అక్కడికి ఆయువకుడెవ్వడో పరాయివాడయినట్లు నేను కానట్టు. ఆవిడ భావానికి నాలో నే నే నవ్వుకున్నాను. ఇద్దరం చెరో సీటులోను కూర్చున్నాము. అసలు పిక్చరుకు ముందు 'మికీ మౌస్' చూపిస్తున్నారు గీత అదిచూసి ఒకటేనవ్వుతోంది అది నిజంగా చిన్నపిల్లలుచూసి ఆనందించవలసింది గీతలో ఇంకా చిన్నతనం పోలేదు నేనుఒక వేపు పిక్చర్ చూస్తున్నాను, ఒక వేపు ఆమెని చూస్తున్నాను. ఫాన్ గాలికి ఆమె ముంగురులు నుదుటిమీద నాట్యం చేస్తున్నాయి. ఆమె సిల్కుచీర గాలికి అలలలా కదులుతోంది. ఆ పిక్చర్ అయిపోయింది. ఇంక "రియర్ విండో" మొదలు పెట్టారు.


## ప్రపంచంలో మహోత్కృష్టమైన బాధానివారిణి




నొప్పులు, కాలినపుండ్లు, బొబ్బలు, గాయాలనివారణకు మిక్కిలి
నిరపాయమైన, నిశ్చయమైన సాధనం

ప్రమాదాలు సంభవిస్తాయిగనుక ఎల్లప్పుడూ జామ్ బక్‌ను అందుబాటుగా ఉంచుకోండి జామ్ బక్ బాధోపశమనకారిణి, జామ్-బక్ క్రిమి విధ్వంసిని. గాయాలపై ప్రమాదకరమైన క్రిములను చేరనివ్వదు. జామ్ బక్ పుండ్లను త్వరలో మాన్పుతుంది దీనిలో అమూల్యమైన అనేక ఔషధవస్తువులతోపాటు బాధానివారణశక్తి, క్రొత్తచర్మం పుట్టించేశక్తి, ఇంకా ఇతరసుగుణాలుగల క్లోరోఫిల్ కూడా చేరివున్నది. ఏనుగుగజ్జి, ఇంకా ఇతర చర్మవ్యాధుల నివారణకు, ఒరిపి, అలిపి వుండు పడిన పాదాల బాధోపశమనం, బాధానివారణ నిమిత్తం మూలశంక బాధను తీటను అణచివేయుటకుకూడా జామ్ బక్ వాడండి. జామ్ బక్‌లో జంతువులకొవ్వుచేరలేదని హామీకలదు

జామ్-బక్ మందులవ్యాపారులందరివద్ద లభిస్తుంది

మద్రాసు హోల్ ఏజంట్లు దాదా & కంపెనీ, పార్కుటౌను మద్రాసు-౩.


మధ్యకాలం చెము విశ్రాంతివచ్చింది. నేను బయటికివెళ్ళి కూల్‌డ్రింకులు ఆర్డరిచ్చి వచ్చాను. అవి పట్టుకువచ్చాడు. "ఎందుకండి మీకింత శ్రమ. చాలా థాంక్స్" అని స్వచ్ఛమైన నవ్వు నవ్వింది. ఇంక అసలు పిక్చర్ మొదలు పెట్టారు. మొదటినుంచి చివరవరకు మంచి సస్పెన్సులో వుంది గ్రేస్ కెల్లీ చాలాబాగా యాక్టుచేసింది. ఆ హీరో గూడా చాలా బాగా వేశాడు. ఆ హీరో గ్రేస్ కెల్లీని ఆ హంతకుడి ఇంట్లో ఒక ఉత్తరం పెట్టిరమ్మన్నప్పుడున్న దృశ్యం చాలా థ్రిల్లింగ్ గావుంది. ఆ ఉత్తరం పెట్టి వచ్చేలోపుగా ఆ హంతకుడు వచ్చేస్తాడు. హీరో వాడి ఇంట్లో కిటికీదగ్గర కూర్చుని బైనాక్యులర్స్‌లోంచి చూచి కూడలిపోతాడు, ఆమెకి ఏమి అపాయం వస్తుందోనని. ఇది చూసేసరికి గీత హృదయంలో అలజడి ప్రారంభమైనది. ఆ హీరోయిన్‌కి ఏమవుతుందోనని. ఆ హంతకుడు పసికడతాడు హీరోని. ఆ వేళ రాత్రి బయలుదేరి వస్తాడు ఆ హంతకుడు. ముందర తలుపు నందుదగ్గర నీడ పడుతుంది అదిచూసి "బాబోయి వస్తున్నాడు" అంది గీత భయపడుతూ. అసలే హీరోకి ఒకకాలు లేదు. చక్రాలకుర్చీలో కూర్చునే గొడవపడుతున్నాడు. ఆ హంతకుడు దగ్గరకి వస్తున్నాడు, "బాబోయ్ వచ్చేస్తున్నాడు" అని ఒక్క అరుపుఅరచి గీత కుర్చీమీద వాలిపోయింది. చెప్పద్దూ, నాకు చెడ్డకోపం వచ్చింది. అంత భయమయినవాళ్లు డిటెక్టివ్ కథలు చూడటం ఎందుకో ! వెంటనే వెళ్ళి నా రుమాలు తడుపుకువచ్చి ఆమె ముఖం మీద వేశాను. ఇంతలో లేచి కూర్చుంది. ఇంతలోకి అక్కడ హీరో కాస్తా మేడ మీదనుండి కిందపడ్డాడు. అసలే ఒకకాలు కుంటి, రెండోకాలుకూడ కుంటి అయింది. అయితేమాత్రమేమి ఇంట్లో కుర్చీలోకూర్చుని హంతకుడిని కనుక్కున్నాడు పిక్చర్ అయిపోయింది. ఇద్దరము థియేటర్ లోంచి బయటికి వచ్చాము. గీత అటు యిటు చూసింది. వాళ్ళ కారుకోసం కాబోలు, కాని కారు రాలేదు గీత నిస్పృహచెందింది. "ఛీ! నాన్నగారు ఎప్పుడూ ఇంతే కారు పంపించమంటే పంపలేదు. ఒకవేళ నా స్నేహితురాలి కారులో వస్తానని అనుకునివుంటారు. పాపం! ఆయనకిమటుకు యేమి తెలుసు ఆమె రాలేదని. ఇప్పుడు ఏమిటి చెయ్యటం ?" అంది. "మీకేమి అభ్యంతరం లేకపోతే నా కారువుంది. మీ ఇంటిలో మిమ్మల్ని దింపి నేను వెళ్ళిపోతాను" అన్నాను అప్పటికింకా టైము 9 అయింది. ఇంగ్లీషు పిక్చర్ కదూ అందుకని. గీత సరేనంది. నా కారులో బయలుదేరాము.

కారు స్టార్టుచేసాను. నెమ్మదిగా పోనిస్తున్నాను. నేనే మొదలుపెట్టాను సంభా

కుం. "ఏమండీ, గీతా, మీరు అలా భయపడి పోయారేమిటి? దీనికే భయపడితే మీరు డిటెక్టివ్ సినిమాలు చూడలేరన్నమాట. అంత తేలహృదయం మీది. మొత్తానికి అబల అని పించారు". అన్నాను

"లేదండి, నేను ఎప్పుడు భయపడలేదు. ఇవాళ యేమిటో భయం వేసింది పోనీ లెండి, యింక సినిమాసంగతి వదిలెయ్యండి మన పరిచయం కొద్దిగంటలే అయినా, మీరు నాకెంతో ఆప్తమిత్రులులాగ కనపడు తున్నారు మిమ్మల్ని యెప్పటినుంచో యెరిగివున్నా ననిపిస్తోంది కాని యెంత ఆలోచించినా మిమ్మల్ని యిదివరకు ఎక్కడా చూడలేదు," అంది చిరునవ్వు నవ్వుతూ.

"ఇందులో యేముంది? నాకు బాఫ్రండ్ రాలేదు, మీకు మీఫ్రండ్ రాలేదు. ఇద్దరం ఒకే అవస్థలో వున్నాము కొద్దిగంటలలోనే చాలా సన్నిహితత్వం యేర్పడింది విడి విడిగా సినిమా చూస్తే ఆనందించలేము. కంపెనీ లేకపోతే పిక్చర్ బోరింగ్ గా ఉంటుంది అలాంటిదేమీ లేకుండ పిక్చర్ ఎన్‌జాయ్ చేసాము" అన్నాను

"మీరు లేకపోతే నేను కుర్చీలో అలాగే పడివుండేదానిని మీరు నిజంగా నాకు ఆప్త మిత్రులు ఈ గొడవలోపడి అసలు మిమ్మల్ని గురించిన విషయాలు తెలుసుకోలేదు. అయితే మీరు ఏ ఉద్యోగం చేస్తున్నారు" అంది

"ఏదో చిన్న ఉద్యోగం అసిస్టెంటు ఇంజనీరు ఈ మహాపట్టణంలో ఎంతమందో నాలాంటివాళ్ళు మానాన్న పోతూ పోతూ కొంచెం ఆస్తిగూడ ఇచ్చివెళ్లాడు" అన్నాను

"ఇది చిన్న ఉద్యోగమా? భలేవారే మీరు. ఇప్పుడు కాకపోతే భవిష్యత్తులో నైనా పెద్దఇంజనీరు అవుతారు ఎంత మందో ఇప్పుడు విదేశాలకు స్కాలర్ షిప్ మీద వెడుతున్నారుగదా, మీరేమి ప్రయత్నంచేయటంలేదు?" అంది.

"ప్రయత్నంచేసినా వెంటనే అవుతుందా! దానికి ఎంత రికమెండేషన్ వుండాలి నా వుద్యోగంసంగతి అలా వదిలి పెట్టండిగాని మీరేమి చేస్తున్నారో, మీవారేమి చేస్తున్నారో చెప్పారుకాదు" అన్నాను.

"నేను బోటని ఆనర్సు చదువుతున్నాను. మావారు అమెరికాలో వున్నారు" అంది తెచ్చుకున్న నవ్వును ఆపుకుంటూ. అదే నవ్వు, "గీతా శేఖర్" అని చెప్పినపుడు నవ్విన నవ్వే నాకామసక చీకటిలో ఆమెముఖంలో వుండే మిగతా భావాలు కనిపించలేదు.

"మీరు చదువుకున్నందుకు సార్థకత సంపాదించారు. మీరేకనక బిడియపడి టికెట్ ఇయ్యటం మానేస్తే అది వృథా


# కాల్గేట్ క్లోరోఫిల్*
# చిగుళ్లను గట్టిపరుస్తుందని
## వైద్యపరీక్షలో రుజువైంది!



**చిగుళ్లను బలపరుస్తుంది!**

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో రోజూ పళ్లను క్రమంతప్పకుండా తోముకుంటే చిగుళ్లు గట్టిపడడానికి అవసరమైన జీవకణాలు పెరుగగలవు.


**దుర్గంధాన్ని వెంటనే, గట్టిగా నిర్మూలిస్తుంది!**

ఇతర మామూలు టూత్ పేస్ట్‌లకంటే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్ దుర్గంధాన్ని గట్టిగా నిర్మూలించగలదని ఇటీవల జరిగిన పరీక్షలో రుజువైంది.

**దంతక్షయాన్ని నివారిస్తుంది!**

భుజించగానే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో పళ్లు తోముకుంటే పళ్ల మెరుగును హరించే ఆమ్లాలను తగ్గించి, తద్వారా దంతక్షయాన్ని నివారించగలదు'

**ఇంతకు మించి సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్‌లేదు**




* నీటిలో కరిగే క్లోరోఫిలిన్స్ గలవు

**ఇప్పుడు!** ఆదాయకరమైన పెద్దసైజులో దొరుకుతుంది

CTPA/G/582

# ★ అబద్ధం రక్తికట్టింది ★

అయిపోయేది. నేను మళ్లీ రేపు వచ్చేవాడిని. ఇవాళ మూర్తికోసం నేనుకూడ మానుకోక పోవటం నిజంగా నా అదృష్టమే మీ పరిచయం లభించింది" అన్నాను "ఇవాళ ఇలా జరుగుతుందని వృంగి ఎవ్వరూ ఆశ్చర్యపోనక్కర్లేదు ఇందులో ఉపయోగం ఇద్దరిదీను. అదుగో మా యిల్లు వచ్చేస్తోంది ఆ.. కుడిపక్కన పెద్ద మేడ లేదూ! అక్కడే ఆపండి రేపు తప్పకుండా వస్తారుగదూ, మా నాన్నగారికి పరిచయంచేస్తాను మళ్లీ కాదంటానికి వీలు లేదు. తప్పకుండా రావాలి" అంది ఇంతలో ఇల్లు వచ్చేసింది "రేపు కాకపోతే రెండు రోజులు ఆగి రాకూడదు మా ఆవిడని కూడా మీకు పరిచయంచేస్తాను పోనీ లెండి, మీకు కోపం వస్తున్నట్లుంది రేపే వస్తాను" అన్నాను ఈ మాట వినగానే గీతహృదయం స్తంభించిపోయింది. ముఖపద్మం ముకుళించుకుపోయింది ఆమె ముఖకవళికలు ఆ మసకచీకటిలో బాగా కనిపించలేదు ఆమెకోపం అంతా నా కారు తలుపుమీద చూపించింది బహుశ మనసులో నేను రాకూడదని అనుకుని వుంటుంది.

జరిగినసంగతి అంతా మూర్తికి పూసగుచ్చినట్లు చెప్పాను

"నేను చెప్పానా! ఓడదామనుకున్న రోజున వెళ్ళమని ఎవరికి ఎప్పుడు వీలయితే అప్పుడు పోవాలంటాను మొత్తానికి భలే ఛాన్సు. కంగ్రాట్స్" అన్నాడు మూర్తి

"ఏమిటి ఛాన్సు? నీ తలకాయ. ఆమెకి పెళ్ళయింది ఇవాళ వాళ్ల నాన్నగారికి పరిచయము; కాఫీ అంతేనా" అన్నాను వాడిధోరణి నచ్చక.

"ఏమో" అన్నాడు.

ఆవేళ సాయంత్రం ఆఫీసునుండి తొందరగా వచ్చి, వాళ్లఇంటికి వెళ్లాను గీత, వాళ్ల నాన్నగారు నాకోసం ఎదురు చూస్తున్నారు. తిన్నగా లోపలికి వెళ్ళాను. "నాన్నా, వీరే Mr చంద్రశేఖర్" అంది గీత. "సారీ! గీతగారు, నా పేరు గోపాల్" అన్నాను గీతాశేఖర్ ముఖం కోపంతో భగభగ మండిపోతోంది. నేను అదేమీ గమనించనట్లే వాళ్ల నాన్నగారితో మాట్లాడుతున్నాడు. పరిచయవాక్యాలయినతరువాత, గీతని ఇంటివద్ద దింపినందుకు, కొద్దిగా స్మృతి తప్పగానే జాగ్రత్త తీసుకున్నందుకు అనేకవిధాల కృతజ్ఞత తెలియచేశారు. మాటలసందర్భంలో మా కుటుంబం సంగతి, నాన్నగారి ప్రసక్తి వచ్చింది. నేను ఫలానా ఆయన కొడుకునని చెప్పాను. అది వినగానే ఆయన "ఎవరు? గోపాలం! నువ్వా నాయనా! ఏమే మా చెల్లెలుకొడుకు గోపాల్ ఇవాళ ఎవరిముఖం చూశానోగాని నిజంగా ఎంత సుదినం" అంటూ ఆయన కనుకొలకులనుండిరాలే ఆనందబాష్పాలు తుడుచుకున్నారు నాకేమీ అర్థంకాలేదు. మా అమ్మ ఈయనచెల్లెలా? మళ్ళీ ఆయన మొదలుపెట్టారు. "గీతా, మీ బావమ్మ మీ అత్తయ్య పోయేనాటికి నువ్వింకా పుట్టలేదు వీడికి రెండేళ్ళు వుంటాయేమో మా అమ్మ అడిగింది వీడిని ఇచ్చెయ్యమని, తను పెంచుతానని. కాని వాళ్లనాన్న వీలులేదన్నాడు. వాళ్లనాన్న మళ్లీ పెళ్ళి చేసుకున్నాడు. అంతే అప్పటినుండి వీడిసంగతే తెలియలేదు" అన్నారు. నాన్నగూడ చచ్చిపోయినట్టు చెప్పాను. అలా జరిగినందుకు ఆయన విచారం వెల్లడించారు. నాన్నగారి ప్రస్తావన అయినతరువాత నన్ను గురించి అంతా అడిగితెలుసుకున్నారు. ఎంతో ఆనందించారు నేనింత అభివృద్ధిలోకి వచ్చినందుకు. మళ్ళీ అన్నారు ఆయన. "అయితే గోపాల్ నీభార్యనెప్పుడు తీసుకువస్తావు? రాత్రి అమ్మాయి చెప్పింది. అయితే నాకు శుభలేఖన్నా వెయ్యకుండా పెళ్ళిచేసుకున్నావన్న మాట" అన్నారు.

"క్షమించాలి, నాకు ఇంకా పెళ్ళి కాలేదు. ఏదో సరదాకి అన్నాను అంతే" అన్నాను గీత కాఫీకలుపుతూ తల పైకెత్తి చూసింది ఆమె పెదిమలు సన్నగా వంపు తిరిగాయి. వస్తున్న నవ్వును ఆపుకోటానికి ప్రయత్నిస్తోంది.


"అయితే మీ అల్లుడుగారు అమెరికానుండి ఎప్పుడు వస్తారు? వెళ్ళి ఎన్నాళ్ళయింది? వస్తేమాత్రం నాకు కబురుచెయ్యండి" అన్నాను.

"ఎవరూ! అల్లుడా అమెరికానుండా" ఆయనకి మూర్ఛవచ్చినంత పనయింది గీత ముఖం రంగులు మారుతుంది. "అండీ . అలాగే అండీ మా బా.. నా టోపీ వేసింది" అంటూ పొట్ట చెక్కలయ్యేలా నవ్వుతూ కాఫీ అంతా టేబుల్ మీద ఒలకపోశారు. గీత లోనికి పరుగెత్తింది అప్పటికర్థమయింది గీతచేసిన తమాషా

తరువాత ఏమయింది చెప్పనక్కర్లేదనుకుంటాను. అమెరికా అల్లుడి స్థానాన్ని నేను ఆక్రమించాను. నా ఫ్రెండు చెప్పినది కరెక్టు అయింది.

గీత తన గొప్పతనాన్ని చాటుతూ వుంటుంది పదే పదే నన్నలా ఫూల్ చేసింది. "ఆహా హా! నాపేరు చంద్రశేఖర్ అనగానే అమ్మాయిగారి మొహం చూడాలి. మా ఆవిడనిగూడా తీసుకువస్తానన్నపుడు చూడాలి ఆముఖం. నా కారు తలుపు బ్రద్దలయిపోతుందేమో ననుకున్నాను అమ్మాయిగారి కోపానికి" అన్నాను

"మా బాగా అయింది పాపం! లేకపోతే నన్నేడిపిద్దామనుకున్నావా? ఆహాహా. మిసెస్ గీతాశేఖర్ అనగానే చూడాలి అబ్బాయి మొహం ఎలా వుందో అబ్బ! ఏమి ముఖం! ఆముదం తాగినవాడిలా వుంది ఆముహం" అంటూ నవ్వుతూ ఉడికించేది. ★

## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్యనుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డువ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపబడును వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించిచూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City